నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
3 | నిజామాబాద్ శుక్రవారం 16 ఆగస్టు 2024 | ADILABAD NIRMAL

ఆదిలాబాద్ : ప్రశంసా పత్రం అందుకుంటున్న టి కిరణ్‌కుమార్(డీసీఎస్‌వో)

బి. మోహన్(డీసీవో) | డి. పద్మ భూషన్‌రాజు(డీఎస్ | టీ.శ్రీనివాస్(డీఎంవో) | కె. సురేశ్(ఎస్‌ఈ)

ఆర్.శివరాం(ఈఈ పీఆర్) | నర్సయ్య(ఈఈ ఆర్‌అండ్‌బీ) | జి. సాయన్న(డీఆర్‌డీవో) | ఆర్. భీంరావు(ఈఈ)

ఎన్.వెంకటేశ్వర్లు(డీఎస్‌ఎస్‌వో) | ఫణేందర్‌రావు(డీఎల్‌పీవో) | వినోద్‌కుమార్(ఆర్డీవో ఆదిలాబాద్) | జీవకర్‌రెడ్డి(ఆర్డీవో, ఉట్నూర్)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ వెల్ఫేర్ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న మహ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

- జెండాను ఎగురవేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

ఆదిలాబాద్, ఆగస్టు 15(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరై జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విధుల నిర్వహణలో ప్రతిభ కనబర్చిన పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ప్రభుత్వ సలహాదారు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన అధికారులతో కలిసి తిలకించారు. ఈ వేడుకల్లో ఎంపీ నగేశ్, ఆదిలాబాద్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం హాజరయ్యారు.

మాట్లాడుతున్న మహ్మద్ షబ్బీర్ అలీ

షకటాలతో పరేడ్ చేస్తున్న ఆర్యోగ శాఖ అధికారులు

విద్యార్థినుల ప్రదర్శన

ఆరు గ్యారెంటీలతో ప్రయోజనం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా జిల్లాలో 83,22,681 మంది ఉచితంగా ప్రయాణం చేసినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 95,037 మందికి ఉచితంగా కరెంటు ఇస్తున్నామన్నారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా 96,155 మందికి రూ.500కు సిలిండర్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 36,387 మందికి రూ.1.50 లక్షలలోపు రుణమాఫీ వర్తింపచేసినట్లు పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తున్నామని.. చనాక-కొరాట ప్రాజెక్టుకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.134 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి పోలీసుశాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ఎదులాపురం, ఆగస్టు 15 : వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉత్తమ సేవలకు ప్రభుత్వం ప్రశంసాపత్రాలు అందజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, ఎంపీ నగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ గౌష్ ఆలంతో కలిసి అందజేశారు.


నిర్మల్ : ప్రశంసా పత్రం అందుకుంటున్న నిర్మల్ అదనపు కలెక్టర్

రవీందర్‌రెడ్డి, డీఈవో


అశోక్‌కుమార్, ఈఈ ఆర్‌అండ్‌బీ | రాజేందర్, డీఎంహెచ్‌వో | విజయలక్ష్మి, డీఆర్డీవో | అవినాశ్, ఏఎస్పీ, భైంసా

ప్రసాద్, అటవీశాఖ అధికారి | జే అంజీ ప్రసాద్, ఏవో

ఉత్తమ సేవలకు గుర్తింపు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 15 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయా శాఖల్లో విధులు నిర్వహించిన జిల్లాస్థాయి అధికారులకు ఉత్తమ అవార్డులను రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య, కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

హెచ్‌డబ్ల్యూవో సస్పెన్షన్

ఆదిలాబాద్, ఆగస్టు 15(నమస్తే తెలంగాణ) : విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పోతగూడ గిరిజన సంక్షేమ శాటిలైట్ సెంటర్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి రేవంత్‌ను గురువారం కలెక్టర్ రాజర్షి షా సస్పెండ్ చేశారు. బుధవారం హాస్టల్ తనిఖీ నిర్వహించిన కలెక్టర్ పలు లోపాలను గుర్తించారు. ఇందుకు కారణమైన హెచ్‌డబ్ల్యూవోను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదు..

- స్థానిక సంస్థలో గెలిచి తీరుతాం..
- కార్యకర్తలతో సమావేశంలో జోగు రామన్న

ఎదులాపురం, ఆగస్టు 15 : ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిచి తీరుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15 తేదీలోపు రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేయడమే కాకుండా 40 శాతం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. సాధ్యం కానీ హామీలు, మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలతో పాటు రైతుల పక్షాన రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధమవ్వాలని సూచించారు. సంక్షేమ పథకాలకు ఇంటింటికీ అందించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో రోకండ్ల రమేశ్, గంధ్రత్ రమేశ్, మెట్టు ప్రహ్లాద్, యాసబ్ నర్సింగ్ రావు. సాజీదొద్దీన్, పట్టణ అధ్యక్షుడు అజయ్, నారాయణ, బొడగం మమత ఫార్విన్ ఫెరోస్, సలీమ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జోగు రామన్న

బాసర ఆలయంలో చోరీ

సీసీ కెమెరాలో రికార్డు అయిన చిత్రం

బాసర, ఆగస్టు 15 : బాసర ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. అమ్మవారి ఆలయంలోని ఉప ఆలయం అయిన దత్తాత్రేయ ఆలయం హుండీ, ప్రసాద టికెట్ కౌంటర్‌ను పగుల గొట్టి దుండగులు నగదును అపహరించారు. సిబ్బంది గమనించి ఈవోకు తెలియజేయగా పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్పీ అవినాశ్, సీఐ మల్లేశ్, ఎస్ఐ గణేశ్‌లు ఆలయాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాల రికార్డులను పరిశీలించి దుండగులను పట్టుకుంటామన్నారు. దీనికి కారణమైన వారిని శిక్షించాలని గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు ఆలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. రాత్రి 10 గంటలకు చోరీ జరిగిందని ఆలయంలో నలుగురు హోం గార్డులు ఉండాల్సి ఉండగా ఒక్కరూ కూడా లేరని, ఆలయంలో చోరీ ఘటన హోం గార్డుల వైఫల్యం వల్లే జరిగిందని, తక్షణమే హోం గార్డులను విధుల నుంచి తొలిగించాని డిమాండ్ చేశారు. దొంగతనం ఘటనపై ఎమ్మెల్యే రామారావు పటేల్ తీవ్రంగా మండిపడ్డారు. ఇక్కడ మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌రావ్, మనోహర్‌రావు, సంజీవ్‌రావు, మారుతి పటేల్ పాల్గొన్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ, సీఐ

సంక్షేమం, అభివృద్ధికి అగ్రపీఠం

- దేశంలోనే రోల్‌మాడల్‌గా తెలంగాణ
- కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు అభివృద్ధి ఫలాలు
- అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిర్మల్ జిల్లా
- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య
- ఘనంగా 78వ స్వాతంత్ర్య వేడుకలు

నిర్మల్, ఆగస్టు 15(నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. 78వ స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరిగిన వేడుకలకు రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగం వల్ల మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి రాజయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు అవుతున్న సందర్భంగా జిల్లావాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహనీయులను తలచుకుంటూ వారి బాటలో నడిచేందుకు మనమందరం కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్రపీఠం వేస్తున్నదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంతో రాష్ట్రం దేశంలోనే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరు గ్యారెంటీల అమలుతో సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన పేదలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

నిర్మల్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

మాట్లాడుతున్న రాజయ్య

అభివృద్ధి పథంలో నిర్మల్ జిల్లా..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మల్ జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య తెలిపారు. ఇదే స్ఫూర్తి, సేవాభావంతో పరిపాలనా దక్షతతో ముందుకు సాగుతూ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిద్దామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేశారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 49,163 మంది రైతులకు రూ.372 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు. త్వరలోనే రైతుభరోసాను అమలు చేసి పెట్టుబడి సహాయాన్ని రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మీ పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ పథకం ప్రారంభమైన తర్వాత 1.02 కోటి మందికిపైగా మహిళలు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, దీనిద్వారా మహిళలకు 40.37 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. అలాగే రూ.500లకే వంట గ్యాస్ సరఫరా చేస్తున్నామని, ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు లక్షకు పైగా లబ్ధిదారులకు గ్యాస్ పంపిణీ చేశామని తెలిపారు. పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకం కింద జిల్లాలోని ఎనిమిది ప్రైవేటు ఆసుపత్రులు, ఆరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 1720 మంది పేదలకు 1.80 కోట్ల విలువైన వైద్య చికిత్సలను అందించామని వివరించారు. అలాగే గర్భిణులలో రక్తహీనతను తగ్గించడానికి జిల్లాలో ఇప్పటి వరకు 8254 న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్‌కు సంబంధించి జిల్లాలో మొత్తం 3,41,212 కనెక్షన్లు ఉండగా, 24 గంటలపాటు నిరంతర కరెంటును సరఫరా చేస్తున్నామని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నదన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1.14 లక్షల కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేశామని తెలిపారు. ఇక సాగునీటి రంగానికి సంబంధించి కాళేశ్వరం 27వ ప్యాకేజీ కింద 50 వేల ఎకరాలకు సాగు నీటిని అందించాలనే లక్ష్యంతో ఇప్పటి వరకు రూ.609 కోట్ల వ్యయంతో 75 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయన్నారు. అలాగే 28వ ప్యాకేజీ కింద ముథోల్ నియోజకవర్గంలోని 50 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఇప్పటి వరకు రూ.235 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నిర్మల్, జగిత్యాల జిల్లాల్లోని 18 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీ పనులు చివరి దశలో ఉన్నాయని, వచ్చే అక్టోబర్ నాటికి పనులను పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద ఇప్పటివరకు 49.89 లక్షల పనిదినాలు కల్పించి రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు రూ.458 కోట్లకు పైగా రుణాలను అందజేశామన్నారు. వన మహోత్సవంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు 2024-25 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 32 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 24 లక్షల మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఇలా ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకీ షర్మిల, అడిషనల్ కలెక్టర్లు కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, జిల్లా అటవీ అధికారి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ పాల్గొన్నారు.

శకటాల ప్రదర్శన

సాంస్కృతిక నృత్యాలు చేస్తున్న విద్యార్థులు